నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన

ఉంగుటూరు: జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ మండలంలోని నారాయణపురం హైస్కూల్ ఉపాధ్యాయులు ఫ్యాప్టో పిలుపుమేరకు యుటిఎఫ్ నేత వునుముల రాంబాబు, ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాసాహెబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సిపిఎస్, జిఎస్ ఉద్యోగులకు సమ్మతం కాదని ఒపిఎస్ మేలు అని అన్నారు. సిఎం జగన్ ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జ్వరం.. జలుబు.. దగ్గు..!

మూలుగుతున్న పల్లెలు, పట్టణాలు

చేతిలో చిల్లిగవ్వ లేక వైద్యం కోసం జనం అవస్థలు

ఆర్‌ఎంపిలు, మందుల దుకాణాలే దిక్కు

ఆరోగ్య సురక్ష సర్వేలో వైద్య శాఖ సిబ్బంది

ప్రజాశక్తి - ఏలూరు, భీమవరం

'పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా రెండు జిల్లాల్లోనూ వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. జనం జ్వరాలతోపాటు దగ్గు, జలుబుతో సతమతమవుతున్నారు. దీంతో పట్టణాల్లో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆర్‌ఎంపిలను, స్థానిక మందుల దుకాణదారులను ఆశ్రయించి చికిత్స పొందుతున్నారు. దీనికితోడు టైఫాయిడ్ కేసులు ఎక్కువగానూ, డెంగీ, మలేరియా కేసులు అక్కడక్కడా నమోదు కావడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది.

ఉమ్మడి జిల్లావాసులు జ్వరాలతో మూలుగుతున్నారు. వాతావరణ మార్పులు, పారిశుధ్యం పడకేయడం, కలుషిత నీరు తదితర కారణాల రీత్యా వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. పట్టణాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో ఓపిలో సగానికిపైగా జ్వరాల కేసులే ఉంటున్నాయి. మిగిలిన సగంలోనూ 90 శాతం శ్వాసకోశ సంబంధిత సమస్యలు, దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారే ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనైతే ఇంటింటికీ వెళ్లి వైద్యం అందించే ఆర్‌ఎంపిలకు డిమాండ్ పెరిగింది. ఆసుపత్రికెళ్తే ఓపి చీటీ దగ్గర నుంచి పరీక్షలు, మందులు అన్నింటికీ సుమారు వెయ్యి రూపాయలపైనే ఖర్చవుతుంది. ఒకవేళ రక్త, నీరుడు పరీక్షలు వంటివి రాస్తే ఖర్చు వేలల్లోనే ఉంటోంది. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడం, ఉపాధి పనులూ అంతంతమాత్రంగా చూపడం, చేసిన పనులకు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడం తదితర కారణాల రీత్యా గ్రామీణ పేదలకు ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. ఈ పరిస్థితుల్లో వైద్యానికి వేలల్లో ఖర్చు పెట్టే పరిస్థితి లేక ఆసుపత్రులకు వెళ్లలేక బాధితులు ఆర్‌ఎంపిలను ఆశ్రయిస్తున్నారు. తర్వాత డబ్బులిచ్చే ప్రాతిపదికన ఆర్‌ఎంపిలు జ్వరపీడితులకు ఇంజెక్షన్లు, మందులు అందిస్తుండటం పేదలకు ఊరటనిచ్చే అంశంగా మారింది. తాము గత నెల నుంచి మందులు దుకాణాల వద్ద అరువు ప్రాతిపదికన మందులు తీసుకొచ్చి వైద్య సేవలందిస్తున్నామని, వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని ఏలూరు, పెనుమంట్ర ప్రాంతాలకు చెందిన ఆర్‌ఎంపిలు చెబుతున్నారు. ప్రస్తుతం పనులకు అన్‌సీజన్ కావడంతో జనం వద్ద డబ్బుల్లేవని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తర్వాత సొమ్ములిచ్చేలా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఇక పట్టణాల్లో అయితే ఎక్కువగా మెడికల్ షాపుల వద్దకు వెళ్లి మందులు కొని తెచ్చుకుని వేసుకోవడం కన్పిస్తోంది. జ్వర పీడితులు రెండు నుంచి ఐదు రోజుల్లో కోలుకుంటున్నా విపరీతమైన నీరసంతో బాధపడుతున్నారు. దీంతో వారు మరో వారం రోజులు గడప దాటలేని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆయా కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి దాపురించింది.

ఇక టైఫాయిడ్, మలేరియా, డెంగీ కేసులు నమోదవుతున్నాయి. ఐదు రోజుల్లో జ్వరం తగ్గనివారు రక్త పరీక్షలు చేయించుకుంటే టైఫాయిడ్ జ్వరాలుగా నిర్ధారణ అవుతోంది. దీంతో పరీక్షలకు, తర్వాత కోర్సు వాడకానికి వేలల్లో ఖర్చవుతుందని జనం గగ్గోలు పెడుతున్నారు. డెంగీ కేసులు కూడా అక్కడక్కడా వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల భీమడోలు మండలంలో డెంగీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. అధికారికంగా వెలుగులోకి వస్తున్న కేసులు కొన్నే ఉంటున్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో నిర్ధారించిన కేసులు పెద్దగా అధికార యంత్రాంగమూ పరిగణనలోకి తీసుకోవడం లేదు. మొత్తంగా చూస్తే వైరల్ జ్వరాలతోపాటు టైఫాయిడ్, మలేరియా, డెంగీతో రెండు జిల్లాలవాసులు మూలుగుతున్నారు.

జ్వరాలతో జనం సతమతమవుతుంటే ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం, పిహెచ్‌సిల్లో వసతులు మెరుగుపర్చి అన్ని రకాల మందులు అందించడం వంటి చర్యలు చేపట్టడంలో ఉదాశీనత కన్పిస్తోందని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది ఉండటంతో గ్రామాల్లో జనం ఆరోగ్య సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండాపోయింది. ప్రభుత్వం స్పందించి జ్వరాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదే సమయంలో జ్వరపీడితులకు పిహెచ్‌సిలు, ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడంతోపాటు అవసరమైన మందులు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించాలని జనం కోరుతున్నారు.

గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

వినతిని స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

ప్రజాశక్తి - ముసునూరు

మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. ముసునూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' మండలస్థాయి స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మండలంలోని చింతలవల్లి, కాట్రేనిపాడు, ముసునూరు, గోపవరం, చిల్లబోయినపల్లి, రమణక్కపేట, గోగులంపాడు, గుళ్లపూడి, చెక్కపల్లి తదితర గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో తమ సమస్యలను కలెక్టర్‌కు తెలిపారు. సమస్యలపై అక్కడే ఉన్న జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడి వాటిల్లో అధికశాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కారమయ్యేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి స్పందన దరఖాస్తుల్లో అధికశాతం మారుమూల గ్రామాల నుండే అందుతున్నాయని, అందుకే ప్రజలకు మరింత వీలుగా ఉండేలా ప్రజల వద్దకే స్పందన కార్యక్రమాన్ని తీసుకెళ్తున్నామన్నారు. స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంతోపాటు, వాటికి నాణ్యమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. శుక్రవారం జరిగిన స్పందనలో 242 దరఖాస్తులు అందాయని కలెక్టర్ చెప్పారు. గుడిపాడు గ్రామానికి చెందిన మందలపు నాగభూషణం తన తాతగారైన మందలపు చినపేరయ్య 3.71 ఎకరాల భూమిని కొనుగోలు చేశారని, కానీ అది ప్రభుత్వ రికార్డుల్లో పోరంబోకు స్థలంగా నమోదైందని, దాన్నిసరిచేయాలని వినతిని అందించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ దాసరి సుధని కలెక్టర్ ఆదేశించారు. అక్కిరెడ్డిగూడేనికి చెందిన ప్రజలు తమ గ్రామానికి శ్మశానవాటిక ఏర్పాటుకు భూమిని కేటాయించాలని, గ్రామంలో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. గోపవరం గ్రామానికి చెందిన కర్ర వెంకటరమణ తనకు జగనన్న ఇల్లు మంజూరు చేయాలని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మల్లవల్లి కోటేశ్వరరావు తన దరఖాస్తులో తన భూమి ఆక్రమణకు గురైందని, తనకు న్యాయం చేయాలని కోరగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముసునూరుకు చెందిన సోలా కృష్ణ తన దరఖాస్తులో తన ఇంటిపక్కనే కోళ్ల ఫారం ఏర్పాటు చేశారని, దీని కారణంగా దుర్వాసనతో పాటు అపారిశుధ్యం, అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. దీనిపై వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒని కలెక్టర్ ఆదేశించారు. చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లెపాము ఆంజనేయులు తన పొలానికి వెళ్లే మార్గం గుంతలతో దారుణమైన పరిస్థితిలో ఉందని, మరమ్మతులు చేయాలని కోరగా, తగు చర్యలు తీసుకోవాలని పంచాయత్ రాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు గ్రామస్థులు తమ గ్రామంలోని పిహెచ్‌సికి మరమ్మతులు చేయాలని, గ్రామంలో పశువుల ఆసుపత్రి శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం నిర్మించాలని, ఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరగా, పిహెచ్‌సి, భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి ఎస్ఇకి ఆదేశాలు జారీ చేశారు. పశువుల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి నివేదిక సమర్పించాలని పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రమణక్కపేటకు చెందిన బత్తిన రామకృష్ణ తనకు రైస్ కార్డు మంజూరు చేయాలని కోరగా, వెంటనే చర్యలు తీసుకోవాలని డిఎస్ఒను ఆదేశించారు. ఇలా పలు వినతులను కలెక్టర్ స్వీకరించి పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా పరిషత్ సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్, వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నెహ్రూబాబు, ఆర్‌టిఒ శ్రీహరి, డ్వామా పీడీ రాము, ఎంపిపి కృష్ణ కుమారి, జెడ్‌పిటిసి సభ్యులు ప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న పిఒ సూర్యతేజ

ఆరోగ్యసురక్షతో పేదలకు మెరుగైన వైద్యం

ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈనెల 30 నుండి ప్రారంభిస్తున్నట్లు కెఆర్.పురం ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ తెలిపారు. శుక్రవారం బుట్టాయగూడెం మండలం నతిరామన్నపాలెంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష యాప్ సర్వే ప్రక్రియను పిఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి సర్వే ఈనెల15వ తేదీ నుండి ప్రతి గ్రామంలోనూ వైద్య సిబ్బంది చేపడతారని తెలిపారు. తొమ్మిది అంశాలకు సంబంధించిన, వైద్య పరీక్షలు, వ్యాధులు గురించి తెలుసుకు సురక్ష యాప్‌లో పొందుపరిచే ప్రక్రియను వేగంగా జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేచేస్తున్న వైద్య సిబ్బందికి సహకరించి వారికి ఉన్న వ్యాధులను తెలియజేయాలని పిఒ కోరారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, జిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ శుక్రవారం స్థానిక కోటదిబ్బ ఎస్ఆర్-1 వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మాట తప్పిందని వారు విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనం నుంచి మినహా యిస్తున్న పిఎఫ్, ఇఎస్ఐ డబ్బులను ఆయా ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏలూరు కార్పొరేషన్‌లో విలీనమైన ఏడు పంచాయతీల ఉద్యోగ సిబ్బంది బకాయి వేతనాలను చెల్లించాలని, ఇంజనీరింగ్ సిబ్బంది వేతనాల ఏరియర్స్ చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ఎంవి.సుబ్బారావు, సిహెచ్.హరినాథ్‌బాబు, ఎన్.అశోక్, దుర్గాప్రసాద్, రామారావు, దుర్గారావు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను నిరసిస్తూ 27న మహాధర్నా

అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 27వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహాధర్నా చేపట్టాలని వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. శుక్రవారం స్థానిక పవర్‌పేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తదితరులు మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలకు కరెంటు నిత్యాసర వస్తువుగా మారిందని, అలాంటి విద్యుత్‌పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో బిజెపి షరతులకు లొంగి విద్యుత్‌రంగాన్ని ప్రయివేటు పరం చేస్తుందని విమర్శించారు. దానిలో భాగంగా ప్రజలపై ట్రూ అప్, సర్దుబాటు, సర్వీసు, అదనపు చార్జీలు అంటూ రకరకాల పేరుతో భారాలు మోపారని విమర్శించారు. అంతేకాకుండా అదానీ కంపెనీకి కాంట్రాక్టులు ఇస్తూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించాలని చూస్తుందని, అంటే ఇకమీదట సెల్ ఫోన్ బ్యాలెన్స్ రీఛార్జ్ చేసుకున్నట్లు కరెంటుకు కూడా ముందుగానే డబ్బులు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుండి వసూలు చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్క రణల వల్ల రైతులకు, ఎస్‌సి, ఎస్‌టిలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ ఎత్తివేస్తారని ఆందోళన వ్యక్తంచేశారు. కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీలు, రాయితీలను తొలగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై ప్రతిపక్ష పార్టీలు ఉద్యమించటం సహజమని, అయితే ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యమాలు చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతను అరెస్టు చేసిన తీరు అభ్యంతరకరమన్నారు. అక్రమ అరెస్టులు, ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు కార్యదర్శి పి.కిషోర్, సిపిఐ ఏలూరు కార్యదర్శి హేమశంకర్, ఐఎఫ్‌టియు నాయకులు బద్ద వెంకట్రావు, బిఎంకెయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, మహిళా సంఘం నాయకులు ఇందిర, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు ఎం.ఇస్సాక్, సిఐటియు నాయకులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు అన్యాయం : ఎపిడబ్ల్యూజెఎఫ్

ప్రజాశక్తి - ఏలూరు

సమాజ శ్రేయస్సు కోరుతూ కడప జిల్లా వేంపల్లిలో జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తే పోలీసులు వారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అని ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఏలూరు జిల్లా అడహాక్ కమిటీ నిరసన తెలిపింది. ఈ ఘటనను ఫెడరేషన్ నేతలు శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కడప జిల్లాలో వివిధ పత్రికలకు చెందిన పలువురు జర్నలిస్టులపై ఇసుక అక్రమ రవాణాదారులిచ్చిన అసత్య, అసంబద్ధ ఫిర్యాదుపై విచారణ జరపకుండా కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఎపి డబ్ల్యూజెఎఫ్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కెఎస్.శంకరరావు, ఎస్‌డి జబీర్, కెసోమ శేఖర్, కె.గంగరాజు, కె.శ్రీనివాస్, జిల్లా కమిటీ కన్వీనర్ గుండా రామకష్ణ పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేందుకు చర్యలు

మాట్లాడుతున్న పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

విద్యార్థుల్లో పుస్తక పఠనంపై అభిరుచిని పెంచేలా జిల్లా గ్రంథాలయ సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చీర్ల పద్మశ్రీ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయ సమావేశ మందిరంలో పద్మశ్రీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలో పనిచేయని 33 గ్రామీణ గ్రంథాలయాలను తిరిగి ప్రారంభించేందుకు అనుమతించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో రూ.500 లోపు ఉన్న పాత ఫర్నీచర్‌ను, రూ.వెయ్యి లోపు ఉన్న పాతపుస్తకాలను రద్దుచేస్తూ తీర్మానం చేశారు. అదే విధంగా పలుఅంశాలపై చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తక పఠనంపై అభిరుచిని పెంచేలా జిల్లా గ్రంథాలయ సంస్థ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, గ్రంథాలయ సభ్యులు హాజరయ్యారు.

మరో 9 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన

1745కు చేరిన కేంద్రాల సంఖ్య - అభ్యంతరాలుంటే తెలపండి - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో కొత్తగా తొమ్మిది పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం స్పెషల్ సమ్మరీరివిజన్-2024లో భాగంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వారాంతపు సమావేశం నిర్వహించారు. కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల్లో ఏలూరు నియోజకవర్గంలో నాలుగు, చింతలపూడిలో నాలుగు కేంద్రాలు, కైకలూరులో ఒకటి(1) ఉన్నట్లు తెలియజేశారు. జిల్లాలో ప్రస్తుతం 1736 కేంద్రాలున్నాయని కొత్తగా ప్రతిపాదించిన తొమ్మిది కలుపుకుంటే ఈ సంఖ్య 1745 కు చేరనుందని కలెక్టర్ చెప్పారు. అదే విధంగా 117 పోలింగ్ కేంద్రాలను వేరే ప్రాంతాలకు తరలించేందుకు, 294 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకోసం కూడా ప్రతిపాదించామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్ కొత్త మార్గదర్శకాల మేరకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి రాజకీయ పార్టీల కార్యాలయాలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండకూడదన్నారు. ఈ మేరకు సంబంధిత ఇఆర్ఒలు పున:పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాలో భాగంగా ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించి 98 శాతం పరిశీలన పూర్తయిందన్నారు. సుమారు లక్ష వరకూ దరఖాస్తులు అందాయన్నారు. అయితే సెప్టెంబరు పదో తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడింగ్ అనుమతించి ఈ నెల 18వ తేదీ నుంచి ఎన్నికల కమిషన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడింగ్ నిలుపుదల చేశామన్నారు. ఈనెల పదో తేదీ నుంచి ఇప్పటి వరకూ 30 వేల దరఖాస్తులు అందాయన్నారు. వాటిని విచారణ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌కు సిద్ధం చేశామన్నారు. అక్టోబరు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రచురిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సిర్రా భరత్(బిఎస్‌పి), నెరుసు నెలరాజు(బిజెపి), ఎ.రవి(సిపిఎం), రాజనాల రామ్మోహన్ రావు(కాంగ్రెస్), ఎం.దశరథకుమార్(ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్(టిడిపి), నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఇన్‌ఛార్జీ డిఆర్ఒ, ఇఆర్ఒ సూర్యనారాయణరెడ్డి, ఇఆర్ఒలు, జెడ్పి సిఇఒ కె.రవికుమార్, ఆర్‌డిఒలు ఎన్ఎస్‌కె.ఖాజావలి, జాన్సీరాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివి.సత్యనారాయణ, ఎపిఐఐసి జోనల్ మేనేజరు బాబ్జీ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర పాల్గొన్నారు.



కార్మికులు అందించిన ఆర్థికసాయాన్ని సాల్మన్‌రాజు కుమారుడికి అందిస్తున్న ఉమామహేశ్వరరావు

సాల్మన్‌రాజు మృతి తీరనిలోటు

ప్రజాశక్తి - భీమడోలు

కార్మిక నేత, సిఐటియు భీమడోలు మండల కార్యదర్శి వై.సాల్మన్ రాజు మృతి కార్మికలోకానికి తీరని లోటు అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఇటీవల మృతిచెందిన సాల్మన్‌రాజు సంస్మరణ సభను భీమడోలులో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు భీమడోలు మండల అధ్యక్షురాలు జి.స్వర్ణకుమారి అధ్యక్షత వహించారు. అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, బి.సోమయ్య పాల్గొన్నారు. తొలుత ఉమామహేశ్వరరావుతో పాటు ఇతర ప్రముఖులు సాల్మన్‌రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికవర్గం అభ్యున్నతికి కృషి చేసిన సాల్మన్ రాజు సేవలు అభినందనీయమని, ఆయన ధన్యజీవి అని అభివర్ణించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన సాల్మన్ రాజు భీమడోలు విజయ డెయిరీలో కార్మికునిగా చేరి అక్కడి కార్మికులను ఐక్యం చేసి, నాయకునిగా వారి హక్కుల పరిరక్షణకు కృషి చేశారన్నారు. తిరుమల డెయిరీ, సామ్మాన్ ఆగ్రో ఫుడ్స్, లిక్సిల్ ఫ్యాక్టరీతో పాటు వివిధ ప్రభుత్వరంగ, ప్రయివేటు సంస్థల్లో పని చేసే కార్మికులతో నిత్యం మమేకమమై వారి సమస్యలను తెలుసుకునేవారన్నారు. వాటినీ తన సమస్యగా భావించి పరిష్కారానికి, అవసరమైన పోరాటాలకు అండగా నిలిచేవారని కొనియాడారు. అనంతరం ఉమామహేశ్వరరావు ద్వారా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు స్వచ్ఛందంగా అందజేసిన 50వేల రూపాయల చెక్కును సాల్మన్‌రాజు కుమారుడు అభిషేక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ యూనియన్ నాయకులు బి.రాజారావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర రావు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు యుగంధర్, కార్మిక నాయకులు జి.మోహన్, ఎ.కృష్ణ, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

పిఎంఇజిపి లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు

జగనన్న బడుగు వికాసంలో 8 మంది పారిశ్రామిక వేత్తలకు రూ. 54.25 లక్షల రాయితీ : కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో పిఎంఇజిపి కింద లబ్ధిదారులకు ఎలాంటి జాప్యమూ లేకుండా త్వరితగతిన బ్యాంకర్లు రుణాలందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, పిఎంఇజిపి కింది లబ్ధిదారులకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జాప్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రుణ మంజూరుకు నిర్దేశించిన సమయానికన్నా ఎక్కువ రోజులు తీసుకుంటున్న బ్యాంకర్లను గుర్తించి వారితో శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పిఎంఇజిపితో పాటు సిసిఆర్‌సి కార్డులు కలిగిన కౌలు రైతులకు రుణాలందించే విషయంపై కూడా బ్యాంకర్లతో సమీక్షిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతీ గ్రామ పంచాయతీలో యువకేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు వృత్తినైపుణ్యం తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు చెందిన అర్హులైన యువతను పంచాయతీ కార్యదర్శుల ద్వారా గుర్తించే ప్రక్రియను వెంటనే పూర్తిచేసి నివేదికను అందజేయాలని డిపిఒను కలెక్టర్ ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలను 15 రోజుల్లో సమర్పించాలని ద్వారకాతిరుమల తహశీల్దారును ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక పాలసీ, వాటిమార్గదర్శకాలను, ప్రోత్సాహకాలను తహశీల్దారు, ఎంపిడిఓ కార్యాలయాల్లో పోస్టర్లు, కరపత్రాలను అందుబాటులో ఉంచాలని పరిశ్రమల కేంద్రం జిఎంను కలెక్టర్ ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ కింద వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 129 దరఖాస్తులు రాగా వాటిలో 149 ఆమోదంపొందాయని మరో ఏడు నిర్దిష్ట కాలపరిమితి పరిశీలనలో ఉన్నాయన్నారు. జగనన్న బడుగు వికాసం కింద పెట్టుబడి రాయితీ, వడ్డీ రాయితీ, విద్యుత్ రాయితీ, సేల్స్ టాక్స్ రాయితీ, స్టాంప్ డ్యూటీ రియింబర్స్‌మెంట్, ల్యాండ్ కన్వర్షన్ రియింబర్స్‌మెంట్ కింద రూ.54.25 లక్షల రాయితీ సొమ్మును ఎనిమిది మంది ఎంఎస్ఎంఇ పారిశ్రామికవేత్తలకు మంజూరుచేస్తూ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం పి.ఏసుదాసు, దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు సిర్రా భరత్, ఎపిఐఐసి జెడ్ఎం.బాబ్జీ, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, డిపిఒ టి.విశ్వనాథ్ శ్రీనివాస్, ఎల్‌డిఎం నీలాద్రి, డిటిసి శ్రీహరి, మత్స్యశాఖ ఇన్‌ఛార్జి జెడి జివివి.సత్యనారాయణ, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూజివీడు రూరల్:పౌష్టికాహారం తీసుకోవడంతో బాలింతలు, ప్రీ స్కూలు పిల్లలు పూర్తిగా ఆరోగ్యవంతులు అవుతారని సిడిపిఒ రాణి తెలిపారు. పట్టణంలోని సిడిపిఒ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎండిఒ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

ద్వారకా తిరుమల:పంగిడిగూడెం పంచాయతీ మెట్ట పంగిడిగూడెం గ్రామానికి చెందిన పిలక శ్రీను అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య రతనకు తమ సానుభూతి తెలపడంతో పాటు, ఆ కుటుంబానికి జనసేన తరపున రూ.10వేల నగదు, బియ్యం, కూరగాయలు అందజేశారు. శుక్రవారం జనసేన మండల నాయకులతో కలిసి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిలుకూరి ఫణి, తరగళ్ల శ్రీను, దాకారపు నరసింహమూర్తి, రాజశేఖర్, పాల్గొన్నారు.

నేడు బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలకు ధ్రువపత్రాలు పరిశీలన

నూజివీడు రూరల్:నూజివీడు ధర్మ అప్పారావు కళాశాలలో ఉమ్మడి కృష్ణాజిల్లాల పురుషుల సీనియర్ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జిఎస్‌.బోస్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఎంపిక పోటీలకు నిర్ణీత సమయానికి తగు ధ్రువపత్రాలతో తమను సంప్రదించాలని కోరారు.

పలుచోట్ల అన్న సమారాధన

ద్వారకాతిరుమల:ద్వారకాతిరుమల శివాలయం రోడ్ అగ్రహేట్ సెంటర్‌లో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ 9వ వార్షికోత్సవం, వినాయకచవితి సందర్భంగా శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి వేండ్ర త్రినాధరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లిపెద్ది వెంకటేశ్వర రావు, ఇమ్మడి రత్నాజీ సభ్యులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న సమారాధనలు నిర్వహించారు. మండలంలోని పెయ్యేరు కాలనీలో శుక్రవారం ఉత్సవాలు ముగింపును పురస్కరించుకొని అన్నసమారాధన చేశారు. ఈ సమారాధనను ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ వడ్డన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లాఉద్దీన్, వైస్ ఎంపిపి శ్రావణి పాల్గొన్నారు.

కార్గో సేవల్లో లక్ష్యాలు సాధించాలి

నూజివీడు రూరల్:ప్రజలకు కార్గో సేవలు మరింత వేగంగా అందించి, లక్ష్యాలు చేరుకోవాలని కార్గో డిఎంఎల్ వి.సుబ్బారావు తెలిపారు. నూజివీడు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో సూపర్‌వైజర్లు, సిబ్బందితో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అందరికంటే ఆర్‌టిసి కార్గో ముందుంటుందని, ప్రజల నమ్మకాన్ని పొంది వారికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సూర్య పవన్ కుమార్, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

ఏడు అడుగుల తెల్ల తాచుపాము పట్టివేత

జంగారెడ్డిగూడెం:గోశాలలోకి ప్రవేశించి, స్థానికులను భయాందోళనకు గురిచేసిన ఏడు అడుగుల తెల్ల తాచుపామును స్నేక్ సేవియర్ సొసైటీ నిర్వాహకులు చదలవాడ క్రాంతి చాకచక్యంగా పట్టుకున్నారు. శుక్రవారం పట్టణంలోని ఏలూరు రోడ్డు జీపీఎస్ ఫ్యాక్టరీ సమీపంలో నిర్వహిస్తున్న గోశాలలోకి భారీ తాచుపాము ప్రవేశించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఈ సమాచారాన్ని స్నేక్ సేవియర్ సొసైటీ నిర్వాహకులు క్రాంతికి తెలియజేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న క్రాంతి భారీ సైజులో ఉన్న తాచుపామును పట్టుకున్నారు.

బాబూరావుకు మద్దతుగా ముస్లిం సోదరులు

ముదినేపల్లి :రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు శివా నాగ జగన్‌బాబూరావుకు ముస్లిం సోదరులు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ గౌస్, ముస్లిం మైనార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు షేక్ కరీమున్నీసాలు మాట్లాడుతూ బాబూరావుపై తప్పుడు కేసులు పెట్టి బాబూరావును పోలీసులు వేధించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

ముదినేపల్లి:యువజన వారోత్సవాల సందర్భంగా గుడివాడ రోటరీ క్లబ్ డివిజన్ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు పాటల పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి బహుమతులు సాధించినట్లు లిటిల్ ఫ్లవర్స్ ప్రిన్సిపల్ బి.రఘురామయ్య శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు బి.పూర్ణ ప్రశస్తి, జె.తుషారా, పిండి మోక్షజ్ఞ, బి.నిత్యమీనాక్షి, పి.శ్రావ్యశ్రీ, కె.లక్ష్మీలహరి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు.

నేరాలు - ఘోరాలు

విద్యుదాఘాతంతో ట్యాంకర్ డ్రైవర్ మృతి

చింతలపూడి: సీతానగరం గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీకి సంబంధించి ఆయిల్ ట్యాంకర్ పార్కింగ్ చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై డ్రైవర్ పవన్ కుమార్(43) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ ట్యాంకరు క్లీన్ చేస్తుండగా 11 కేవి విద్యుత్ తీగ తగలటంతో విద్యుత్ షాక్‌కి గురైయ్యాడన్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే గోద్రేజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అంబులెన్స్‌కి ఫోన్ చేయటంలో జాప్యం చేశారన్నారు. మెరుగైన వైద్యం కోసం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారని, అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించినట్టు తెలిపారు. దీనిపై సిఐ మల్లేశ్వరావుని వివరణ అడుగగా విఆర్‌ఒని రిపోర్ట్ అడిగామని, రిపోర్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరొకరికి గాయాలు

భీమడోలు:జాతీయ రహదారిపై కురెళ్లగూడెం సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొక యువకుడు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పూళ్ల గ్రామానికి చెందిన పన్నా ఈశ్వర ఫణికుమార్(17) తన స్నేహితుడు అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి మనోజ్‌తో కలిసి అల్పాహారం కోసం మోటారు బైకుపై శుక్రవారం అర్ధరాత్రి పూళ్ల-కురెళ్లగూడెం గ్రామాల మధ్య ఉన్న దాబాకు బయలుదేరారు. మార్గమధ్యలో అదే మార్గంలో విజయవాడ వైపు వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీ కొన్నారు. ఈ సంఘటనలో ఫణికుమార్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మనోజ్‌ను చికిత్స నిమిత్తం ఏలూరు వైద్యశాలకు తరలించారు. ఫణికుమార్ తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ చదువుతున్నారు. ఫణికుమార్ మృతికి సంతాప సూచికగా శుక్రవారం కళాశాలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది. కేసును భీమడోలు పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యాన్ సీజ్

టి.నరసాపురం:పశువులను అక్రమంగా కబేళాకు తరలిస్తున్న వ్యాన్‌ను శుక్రవారం అదుపులోకి తీసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ సురేంద్రనాథ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా మద్రిచర్ల గ్రామానికి చెందిన డి.కనక నరసింహా, చింతలూరు గ్రామానికి చెందిన జి.వంశీకృష్ణలు విజయనగరం ఆలమండ సంతలో 23 పశువులను కొనుగోలు చేసి హైదరాబాదు కబేళాకు తరలివస్తున్నారనే సమాచారంతో మక్కినవారిగూడెం వద్ద దాడి చేసి వ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక విఆర్ఒ బోసు ఫిర్యాదుతో ఎస్ఐ సురేంద్ర కుమార్ కేసు నమోదు చేసి పశువులను హనుమాన్ జంక్షన్ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ఆరుగురు అరెస్టు, రూ.9,890 స్వాధీనం

పెదపాడు:వెంపాడు గ్రామంలో పేకాట శిబిరంపై దాడి నిర్వహించి ఆరుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి రూ.9,890 నగదు, ఆరు సెల్ ఫోన్‌లను, 2 మోటర్ సైకిల్, 104 పేక ముక్కలను స్వాధీనం చేసుకొన్నట్లు ఏలూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

11 మంది అరెస్టు : రూ.46 వేల 890 స్వాధీనం

జీలుగుమిల్లి : పేకాట శిబిరంపై దాడి చేసి 11 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. దర్భగూడెం శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు శుక్రవారం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.46 వేల 890 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎన్నికల వాగ్దానాలు అమలు చేసి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ధర్నా, వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, నగర పంచాయతీ, కార్పొరేషన్లు, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీ ఏడాది దాటినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు ప్రారంభించలేదన్నారు. పర్మినెంట్ కార్మికులకు రెండు సంవత్సరాలైనా సరెండర్ లీవులు నగదు రూపంలో చెల్లించలేదని విమర్శించారు. ఇంజనీరింగ్ కార్మికులు, వాటర్ వర్కర్స్, ఎలక్ట్రికల్స్, వెల్డింగ్, స్వచ్ఛభారత్, క్లాఫ్ డ్రైవర్లకు హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నగరపాలక సంస్థలో విలీనమైన 7 పంచాయతీ కార్మికులకు గత ఏడాది జూన్‌నెల జీతం చెల్లించాలని, ఆప్కాస్ కార్మికులకు ప్రతినెల జీతంతో పాటు, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ హామీలు అధికారులు అమలు చేయని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర అధ్యక్షులు యలగాడ దుర్గారావు, ఉపాధ్యక్షులు దొడ్డికర్ల నాగబాబు పాల్గొన్నారు.


చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్‌కు వినతిని అందిస్తున్న ఎఐటియుసి నాయకులు

చింతలపూడి: రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోర్లపాటి బాబు తెలిపారు. పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చింతలపూడి నగర కమిషనర్ ద్వారా కలెక్టర్‌కి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాల తెరవింపు, సరెండర్ లీవుల ఎన్‌కేష్‌మెంట్ రెండేండ్లు దాటినా విడుదలవ్వకపోవడంపై ప్రభుత్వంలో చలనమే లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. వినతిని సమర్పించిన వారిలో ఎఐటియుసి నాయకులు కంచర్ల గురవయ్య, పారిశుధ్య కార్మికులు వెలగాడి అనురాధ, వడిత్య బాలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో నిర్లక్ష్యం తగదు

సమీక్షా సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ

ప్రజాశక్తి - చాట్రాయి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వాలంటీర్స్ సర్వే నిర్వహించి, సమాచారం తన దృష్టికి తీసుకురావాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎస్.మురళీమోహన్ తెలిపారు. చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు, గ్రేడ్ 5 కార్యదర్శులకు శుక్రవారం సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే వాలంటీర్స్‌పై తగిన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ తెలిపారు. వాలంటీర్స్ తప్పనిసరిగా సర్వేలో పాల్గొని వ్యాధిగ్రస్తుల పేర్లు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. దీనిలో వాలంటీర్స్ అందరూ పాల్గొని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు.

ముదినేపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను వాలంటీర్లు వేగవంతం చేయాలని ఎంపిడిఒ పి.మల్లీశ్వరి కోరారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశపు హాలులో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వాలంటీర్లకు సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చేసిన సర్వేలో మండలంలోని 354 మంది వాలంటీర్లల్లో 91 మంది వాలంటీర్లు యాప్‌లో కొన్ని పొరపాట్లు చేశారన్నారు. ఇప్పుడు వాటిని యాప్‌లో సరి చేయాలని కోరారు. అలాగే మండలంలో ఎవరైనా బడి ఈడు కలిగిన పిల్లలు, మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు ఉంటే వారిని గుర్తించి, అట్టివారిని బడిలో చేర్చేందుకు కృషి చేయాలన్నారు. నిర్ణీత సమయానికి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేనే పూర్తి చేయాలని వాలంటీర్లకు తెలిపారు.

మండలాభివృద్ధికి కృషి : ఎంపిపి

రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - చింతలపూడి

మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ రాంబాబు తెలిపారు. రేచర్ల పంచాయతీలో జిజిఎంపి గ్రాంట్ రూ.20 లక్షలతో ఎస్‌సి, బిసి ఏరియాలో సీసీ రోడ్డు నిర్మాణంను ఎంపీపీ సర్పంచి శివరామకృష్ణతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, బిసి ఏరియాలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ ప్రెసిడెంట్ సుబ్బారావు, సచివాలయం కన్వీనర్ మాధవరావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి : మానవత

పాఠశాలలో మొక్కల పంపిణీ

జంగారెడ్డిగూడెం:ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించాలని రీజనల్ ఛైర్మన్ దల్లి రామాంజనేయ రెడ్డి కోరారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి ఇమ్మంది మాధవరావు సమక్షంలో మండలంలోని తిరుమలాపురం గ్రామ హైస్కూల్‌లో మొక్కలు పంపిణీ చేసి, పాఠశాల విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్, పల్లి వెంకట రెడ్డి, తిరుమలాపురం సర్పంచి కనుపర్తి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అన్నవరం, తిరుమలాపురం మానవత సభ్యులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్చురీ బాక్స్, పోడియం బెంచ్ వితరణ

కలిదిండి: మండలంలోని తాడినాడలో వాసవీ క్లబ్ కలిదిండి గోల్డ్ అధ్యక్షులు దాత నూకల శ్యామలరావు గుప్తా తన తల్లిదండ్రులు నూకల కోటేశ్వరరావు, పేరంటాలమ్మ జ్ఞాపకార్థం మార్చురీ బాక్స్‌ను సర్పంచి తాడి శ్రీనివాసరావుకు, పోడియం బెంచ్‌ను చిన తాడినాడ ప్రభుత్వ పాఠశాలకు జిల్లా వాసవీ క్లబ్ గవర్నర్ మాజేటి రామచంద్రరావు సమక్షంలో అందజేశారు. పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గా రాణి, ఎఎంసి మాజీ ఛైర్మన్ తాడినాడ బాబు, జిల్లా వాసవీ క్లబ్ నాయకులు ఆలపాటి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఎఇను సత్కరిస్తున్న సిబ్బంది

డిఇ రాధాకృష్ణకు ఘన సన్మానం

చింతలపూడి:జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని డిఇ రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలో విద్యుత్ శాఖ ఎడి కార్యాలయంలో గతంలో చింతలపూడి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉద్యోగోన్నతి స్వీకరించిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకటరమణ, మండల సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల విధులపై చిన్నారులకు అవగాహన

ఏలూరు స్పోర్ట్స్:చిన్నారులకు పోలీసు ఉద్యోగ విధులు, అత్యవసర పరిస్థితులలో వారు వినియోగించే కమ్యూనికేషన్ విధానంపై అవగాహన కల్పించామని ఏలూరు రెండో పట్టణ ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు. నగరంలోని రెండో పట్టణ పరిధిలో ఉన్న సిద్ధార్థ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అత్యవసర సమయాలలో పోలీసులు ఎంత చాకచక్యంగా వ్యవహరిస్తారో తెలిపామన్నారు. కమ్యూనికేషన్ విధానంలో పోలీసులు ఒకరితో ఒకరు ఎలా సంభాషించుకుంటారో అనే అంశంపై చిన్నారులతో కూడా మాట్లాడించి వారికి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గుండుగొలను విద్యార్థులు

ప్రజాశక్తి - భీమడోలు

ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం

పెదవేగి గురుకుల పాఠశాల వేదికగా ఈనెల 21వ తేదీన నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి పోటీలలో గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పలువురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జికెడి సునీతతో పాటు పిడిలు వి.వెంకటేశ్వరరావు, పి.కృష్ణారావు పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగాల్లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్, బేస్ బాల్ పోటీలకు హాజరయ్యారన్నారు. వీరిలో 5 మంది రాష్ట్రస్థాయిలో నిర్వహించే రెండు పోటీలకు ఎంపిక కాగా, మిగిలిన నలుగురు ఒక్కొక్క పోటీకి జిల్లా ప్రతినిధులుగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అండర్-17 విభాగంలో జి.ప్రేమ కుమార్, బివి.మణికంఠ, పి.సాయి చైతన్య, సిహెచ్ఎస్ గ్రేస్, వి.తేజస్విని రెండు పోటీలలో పాల్గొనే అర్హత సాధించారన్నారు. ఇక అండర్-14 పోటీ విభాగంలో జె.లక్ష్మీ ప్రసన్న సాఫ్ట్‌బాల్, టి.మున్నా బేస్‌బాల్ పోటీలకు, అండర్-17 విభాగంలో ఎస్.తనూజ గ్రేస్ బేస్ బాల్, వై.నాగదుర్గ సాఫ్ట్‌బాల్ విభాగంలో ఎంపికయ్యారని తెలిపారు.

'బహుజన రాజ్యాధికారాన్ని సాధించి తీరుతాం'

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నామని, 2024 ఎన్నికల్లో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ఆశాభావం వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్(బిఎస్‌పి) ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల సమీక్షా సమావేశం స్థానిక ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఫ్లాష్ టీం కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సిర్రా భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేన్ మాట్లాడుతూ ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో బిఎస్‌పి తరపున బలమైన అభ్యర్థులను పోటీలో నిలిపి, అధిపత్య కులాల పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి తీరుతామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల రమేష్ బాబు, ఏలూరు ఇన్‌ఛార్జి కలపాల రవి, దెందులూరు ఇన్‌ఛార్జి కర్రే అంబేద్కర్ పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల ఆర్డినెన్సు రద్దు చేయాలి

ప్రజాశక్తి - కలిదిండి

రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టంపై తీసుకువచ్చిన ఆర్డినెన్సు రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దళిత సంఘాల అధ్వర్యంలో దళితుల సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 29వ తేదీన విజయవాడలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మాలమహానాడు మండల అధ్యక్షులు ఈదా పద్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం భూయాజమాన్య హక్కు పేరుతో దళితుల భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నంలో ఉందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను, ఇతర పథకాలకు మళ్లిస్తూ దళితులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత మతం పేరుతో, కులం పేరుతో దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. దళితరక్షణ యాత్రల పేరుతో దళిత పేటలలో ప్రచారాలు నిర్వహించి, సంతకాల సేకరణ చేపడతామని వక్తలు తెలిపారు. 29 వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు చిన్నం శ్రీకాంత్, కుడిపూడి శ్రీనివాసరావు, పంతగాని ప్రకాష్, గోసంగి వినోద్, గూట్ల జయరాజు, నేలపూడి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'ఎందరో విద్యార్థులు అత్యున్నత శిఖరాలకు'

కళాశాల ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ డే లో ప్రిన్సిపల్

ప్రజాశక్తి - చింతలపూడి

ఈ కళాశాల 1987వ సంవత్సరంలో స్థాపించబడి నేటి వరకు ఎందరో విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేర్చిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు 'ప్రేషర్ డే', తృతీయ సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నూతన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి, ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఇక్కడ ఉన్న అధ్యాపకుల అనుభవాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉన్నత విద్యలను అభ్యసించి ఉద్యోగాలలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు రాక

నవరత్నాల కార్యక్రమాల అనుసంధానంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్ష

ఏలూరు: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు ఈనెల 23వ తేదీ శనివారం ఏలూరు రానున్నారు. స్థానిక జిల్లా అతిథి గృహంలో కొద్దిసేపు విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం 2.30కు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించే నవరత్నాల కార్యక్రమాల అనుసంధానంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం సాయంత్రం 4.30కు పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు గోదావరి సమావేశ మందిరం నుంచి బయలుదేరి జిల్లా అతిథి గృహంకు చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి అనంతరం సాయంత్రం 5.30కు విజయవాడ బయలుదేరి వెళతారు.

'చంద్రబాబు నిర్దోషి'

కొనసాగిన టిడిపి నిరసన దీక్ష

టి.నరసాపురం:టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు రామమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. కె.జగ్గవరం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచి భీమవరపు జగన్మోహనరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జయ్యవరపు శ్రీనివాస రావు, జయ్యవరపు వెంకటేశ్వరరావు, బాలరాజు పాల్గొన్నారు.

ముసునూరు దీక్షలో టిడిపి నేతలు

ముసునూరు:టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన ముసునూరు మండపం సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష పదోరోజుకు చేరుకుంది. ఈ దీక్షలో గదే రఘు బాబు, గారపాటి నరసింహారావు, మెదరమెట్ల సురేంద్ర, కొల్లి గంగా రామ్, పర్వతనేని గంగాధర్ రావు, రాంబాబు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరం : చంద్రబాబు నాయుడు త్వరలో బయటకు వస్తారని టిడిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదినేపల్లి : చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు మండలంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 13వ రోజుకు చేరుకున్నాయి. మండలంలోని పెదపాలపర్రులో మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలో పాల్గొన్న వారిలో గ్రామ సర్పంచి గంటా రాకేష్ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ పట్టణంలో టిడిపి శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాత్రి స్థానిక రామచంద్రపురం వాటర్ ట్యాంక్ వద్ద నుంచి గంగానమ్మ గుడి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ, మండల అధ్యక్షులు సాయిల సత్యనారాయణ మాట్లాడారు.

రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం

టి.నరసాపురం: రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సొసైటీలు పనిచేస్తున్నాయని మక్కినవారిగూడెం సొసైటీ ఛైర్‌పర్సన్ పిన్నమనేని చక్రవర్తి తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో ఛైర్‌పర్సన్ చక్రవర్తి అధ్యక్షతన సొసైటీ మహాజన సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు, పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికే సొసైటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్లు దాసరి రాంబాబు, మందులపు మూర్తి, ఆచంట సూర్యనారాయణ పాల్గొన్నారు.

పోలవరంలో స్వచ్ఛహి కార్యక్రమం

పోలవరం:గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక ఎస్‌డబ్ల్యుఎం షెడ్డు వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛహి సేవలో భాగంగా కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని సర్పంచి పొడుం పుష్ప, ఎంపిడిఒ జి.శ్రీను, పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 మంది క్లాప్ మిత్రలతో గ్రామంలోని పారిశుధ్య స్థితిగతులు, స్వచ్ఛ గ్రామంగా చేయడానికి ప్రణాళికలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ODUGU SUVARTHA RAJU, S/O. ODUGU VEERLA VENKAYYA, D.NO. 1-207/2, PEDAMAINAVANI LANKA, THURPUTALLU POST, NARASAPURAM (M), W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM VADUGU MUTYALA RAJU (OLD NAME) TO ODUGU SUVARTHA RAJU (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME ODUGU SUVARTHA RAJU

CHANGE OF NAME

I, ODUGU SUVARTA, W/O. ODUGU SUVARTHA RAJU, D.NO. 1-207/2, PEDAMAINAVANI LANKA, THURPUTALLU POST, NARASAPURAM (M), W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM ODUGU CHANDRA VATHI (OLD NAME) TO ODUGU SUVARTA (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME ODUGU SUVARTA

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, గణపవరం మండలం, కోమర్రు గ్రామం, డోర్ నెం. 2-72 చెందిన విప్పర్తి శ్రీను, S/o. విప్పర్తి నరసింహమూర్తి అను నేను ది. 20-08-2023వ తేదీన నెం. **K8908954** గల నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టును మా ఇంటి దగ్గర నుండి అనగా కోమర్రు నుండి భీమవరం పాస్‌పోర్టు రెన్యూవల్ నిమిత్తం నా మోటారు సైకిల్ మీద వెళ్లుచుండగా మార్గం మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది నెంబర్‌కి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

విప్పర్తి శ్రీను
S/o. నరసింహమూర్తి
కోమర్రు గ్రామం, గణపవరం మండలం
సెల్: 9701153548

ప్రకటన
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
E.P. 4/2021 in O.S. 251/2018
Between:
నున్నా చిన సుబ్బయ్య -డిక్రీ హోల్డర్
AND
కొండె సంజీవకుమార్ ...JDR
డిక్రీ హోల్డర్ తరపున దాఖలు చేసిన పబ్లికేషన్
పై నెంబరు E.P. దాఖలా గ్రంథంలో పై కోర్టు నందు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని డిక్రీ బాకీను రాబట్టు నిమిత్తం **ది. 03-10-2023న ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయుదురు. ఆసక్తి కలవారు సదరు వేలంలో పాల్గొనవచ్చును.
ఆస్తి షెడ్యూలు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఒట్లూరు S.R.O., Pedapadu Mandal పాత ముప్పర్రు గ్రామము మరియు గ్రామపంచాయతిలో R.S. No. 445/3 లో Ac. 1.04 cents వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: గొట్టపు ఫ్యామిలీ వారి భూమి.
పడమర: గొట్టపు ఫ్యామిలీ వారి భూమి.
దక్షిణం: మురుగు బోదె. **ఉత్తరం:** పంట బోదె.
డిక్రీ హోల్డర్ విలువ: రూ. 15,00,000/-
అమీనా విలువ : రూ. 22,00,000/-
Eluru
Dt.21-9-2023
B.V.APPA RAO
B.KUMAR
Advocates for D.H.R.
Advocates, Eluru
Cell: 9440188346

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 199/2023
Between:
Vadapalli Lakshmi ...Plaintiff
AND
Mungara Srinivas, S/o. Anjaneyulu, Hindu, Male, age 53 years, Business, D.No. 4-10, Pali Village, Attili Mandal, TJCJ. ...Defendant
వాది తరపున వేయించిన ప్రకటన
యిందుమూలంగా ప్రతివాదికి తెలియజేయునది, పై నెంబరులో కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేయించినారు. కావున మీరు **ది. 03-10-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షములో దావా విచారించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తణుకు
20-9-23
గుడిమెట్ల వీర్రెడ్డి
వాది తరపు అడ్వకేటు